క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి



పెబ్బేరు రూరల్: వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం బీఆర్‌ఎస్ వనపర్తి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వంగూరు ప్రమోద్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, అరుణ్‌ప్రకాష్, కురుమూర్తియాదవ్, విజయ్ కుమార్, మధుసూదన్‌రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



పాన్‌గల్: మణిపూర్ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రేమద్దులలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వెంకటయ్య మాట్లాడుతూ మణిపూర్‌లో ఊచకోతలు, మహిళలను నగ్న ఊరేగింపు, అత్యాచారాలు జరుగుతున్నా ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నిరంజన్, మల్లేష్, బాలరాజ్‌గౌడ్, బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం మణిపూర్ మృతులకు సంతాపం తెలుపుతూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి స్థాపనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళావతమ్మ, చంద్రయ్య, రాబర్ట్, అబ్రహం, డంగు కురుమయ్య, నరసింహశెట్టి, రవీందర్, మశప్ప పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ

కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్టకు చెందిన దొడ్ల పెంటన్న(63)ను అదే గ్రామానికి చెందిన వరుసకు తమ్ముడైన కుర్మన్న హత్య చేసి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. ఎంపీపీ గుంత మౌనిక భర్త మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ కనిమెట్టకు వెళ్లి పెంటన్న మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియ కోసం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పరమేష్, బాలన్న, బాలరాజు, రాంచంద్రయ్య, సురేష్, పర్వతాలు, అంజలన్న, మన్యంకొండ, కురుమూర్తి, మేస్త్రీ రాములు, బాబు, శివ, నర్సింహ, వెంకటన్న తదితరులు ఉన్నారు.

అక్తర్‌కు సన్మానం

వనపర్తి టౌన్: హజ్ యాత్ర పూర్తి చేసుకొని పట్టణానికి తిరిగి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అక్తర్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అనీస్, సహదేవ్ యాదవ్, రోహిత్, నరసింహ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో అజాతశత్రువు జైపాల్‌రెడ్డి



కొత్తకోట: పార్లమెంట్ మాజీ సభ్యుడు జైపాల్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మేస్త్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదిగిన జైపాల్‌రెడ్డి రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరుపొందారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రశాంత్, బోయేజ్, కృష్ణారెడ్డి, కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్, బాలస్వామి, సలీంఖాన్, గొల్లబాబు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

భూమిపూజ

చిన్నంబావి: మండలంలోని గడ్డబస్వాపురంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన, భూమిపూజను ఎంపీపీ సోమేశ్వరమ్మ, సర్పంచ్ సత్యరాణి శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మద్దిలేటి, వెల్టూరు సర్పంచ్ మధు, గూడెం సర్పంచ్ చక్రవర్తి, ఉపసర్పంచ్ అరుణ, పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులతో అప్రమత్తం



కొప్పునూర్‌లో నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వదులుతున్న సర్పంచ్ నంది కౌసల్య తదితరులు

ఆత్మకూర్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ శరత్ సూచించారు. శుక్రవారం మండలంలోని గ్రామాల్లో ఫ్రై డే, డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డ్రములు, సంపుల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయాలన్నారు. అపరిశుభ్ర పరిసరాలతో దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. సర్పంచ్‌లు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

పాన్‌గల్: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని కేతేపల్లిలో పలు కాలనీల్లో పర్యటిస్తూ సీజనల్ వ్యాధులతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. నీటి నిల్వల ద్వారా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, కలరా, కామర్లు వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ లారెన్స్, సూపర్‌వైజర్ సుమనశ్రీ, వైద్య సిబ్బంది శ్రీలక్ష్మి, రామచంద్రయ్య, సతీష్, మదన్‌గోపాల్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి: మండలంలోని కొప్పునూరులో శుక్రవారం సర్పంచ్ నంది కౌసల్య ఆధ్వర్యంలో గ్రామం చుట్టూ ఉన్న గ్రానైట్ క్వారీ గుంతల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ విడిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ముఖ్యంగా చిన్నారులు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆనంద్‌యాదవ్, తగరం కురుమూర్తి, ఎస్ రాజేశ్వర్‌రెడ్డి, ఆశావర్కర్లు, పంచాయతీ సెక్రెటరీ రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.



కేతేపల్లిలో పరిసరాలను పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది



ఆత్మకూర్‌లో..

పాఠశాలను నూతన భవనంలోకి మారుస్తాం

సాక్షి ఎఫెక్ట్..

పాన్‌గల్: మండలంలోని చింతకుంట ఉన్నత పాఠశాలను శిథిలావస్థ భవనంలో నుంచి నూతన భవనానికి మారుస్తామని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. 'భయందోళనతో బోధన సాగేనా' అనే శీర్షికన ఈనెల 26వ తేదీన సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం మండలంలోని చింతకుంట ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా పాత పాఠశాల భవనంతో పాటు నూతన భవనాన్ని కూడా పరిశీలించారు. నూతన భవన నిర్మాణం పూర్తైనా టాయిలెట్లు, వంట గది నిర్మాణంలో జాప్యంతోనే ఆలస్యం అయిందని, త్వరలోనే నూతన భవనంలోకి మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘురాములు, ఏపీఓ కుర్మయ్య, పంచాయతీ కార్యదర్శి రాధ, రవీందర్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.



చింతకుంట ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

బాధితులను ఆదుకోవాలి: కాంగ్రెస్

పెబ్బేరు: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇళ్లు, పంట నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఏర్పాటు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితులకు తక్షణసాయం అందజేయాలని కోరారు. ఇళ్లు కూలిపోయిన వారికి వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్‌గౌడ్, ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, వెంకటేష్‌సాగర్, సురేందర్‌గౌడ్, మన్యం, గంగాధర్‌యాదవ్, చంద్రశేఖర్, ఆనంద్‌సాగర్, ఎండీ షకీల్, రాములు, చందు, ప్రణీత్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం

మదనాపురం: మండలంలోని దుప్పల్లిలో వర్షాలకు కూలిన ఇళ్లను డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే పేదలందరికీ రూ.5లక్షలు మంజూరు చేసి సొంతింటి కలను నెరవేరుస్తామని ఆయన పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వర్ష నష్టాన్ని నివారించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు బాధితుల గురించి పట్టించుకోకుండా మొద్దు నిద్రపోతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగన్న తదితరులు పాల్గొన్నారు.



దుప్పల్లిలో బాధితురాలికి ఆర్థికసాయం అందజేస్తున్న జీఎంఆర్

ఆలయ నిర్మాణానికి రూ.3లక్షల విరాళం

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని దొడగుంటపల్లిలో నూతన శివాలయ నిర్మాణానికి పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి రూ.3లక్షలు విరాళంగా వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్న సందర్భంలో ఎంపీపీ మేఘారెడ్డిని అడిగిన వెంటనే స్పందించి రూ.3లక్షలు ఇవ్వడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, నారాయణరెడ్డి, భగవంత్‌రెడ్డి, రాజశేఖర్‌శెట్టి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, జానకీరాములు, నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, విట్టా నారాయణరెడ్డి, రాంరెడ్డి, రాములు, నిరంజన్ తదితరులు ఉన్నారు.



ఆలయ నిర్వాహకులకు నగదు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

జూరాల ప్రాజెక్టు రహదారిపై నిర్లక్ష్యం తగదు

ఆత్మకూర్: రాష్ట్రానికే తలమానికం అయిన జూరాల ప్రాజెక్టుపై పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2016లో జరిగిన పుష్కరాల సందర్భంగా మస్తీపూర్ నుంచి జూరాల ప్రాజెక్టు వరకు రూ.11 కోట్ల నిధులతో బీటీరోడ్డు పనులు ప్రారంభమైనా నేటికీ పనులు పూర్తి కాలేదని అసహనం వ్యక్తం చేశారు. అలాగే పుష్కరాల సమయంలో రూ.8.50 కోట్ల నిధులతో ఆత్మకూర్ నుంచి మూలమల్ల మీదుగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నేటికీ చేపట్టకపోవడం పాలకుల పనితీరుకు నిదర్శమని దుయ్యబట్టారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సందర్శకులు ఎక్కువగా వస్తారన్నారు. వారం రోజుల్లోగా రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నియోజకవర్గ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, ఆయూబ్‌ఖాన్, వినయ్‌రెడ్డి, పరమేష్, మహేందర్‌రెడ్డి, రవీందర్, శ్రీకాంత్, కావలి రవి, గోవర్ధన్, తిరుపతయ్య, కేశవ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కేశం నాగరాజుగౌడ్

డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె చేస్తాం

కొత్తకోట: గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను తీర్చాలంటూ ఈనెల 6న చేపట్టిన సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం ఆత్మకూర్, కొత్తకోట రహదారిపై బైఠాయించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ మాట్లాడుతూ 23రోజులుగా కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సరికాదని, కార్మికులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సహదేవుడు, అశోక్, నాగేష్, రాములు, సాయిలు, తిరుపతయ్య, ఊషన్న, శాంతన్న, గోవిందమ్మ తదితరులు ఉన్నారు.

మోకాళ్లపై బైఠాయించి నిరసన

పాన్‌గల్: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు శుక్రవారం అంబేడ్కర్ విగ్రహం ఎదుట మోకాళ్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ రాము మాట్లాడుతూ స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వానికి భావ్యం కాదన్నారు. కార్యక్రమంలో సుబ్బయ్య, నాగన్న, శివరాజ్, అంజిరెడ్డి, బాలస్వామి, సురేష్, మద్దిలేటి, నాగమణి, చిట్టెమ్మ, నాగేంద్రమ్మ, నాగశేషమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షకు సీఐటీయూ జిల్లా సభ్యుడు నందిమల్ల రాములు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మద్దిలేటి, రామచంద్రయ్య, శ్రీనివాసులు, హనుమంతునాయక్, చంద్రయ్య, నాగరాజు, రాజు, మోహన్ నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని కార్మికులు వాపోయారు. సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో జీపీ కార్మికుల నిరసన వ్యక్తం చేస్తూ కబడ్డీ ఆడారు.



ఆత్మూర్-కొత్తకోట రోడ్డుపై ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు



మదనాపురంలో కబడ్డీ ఆడుతున్న కార్మికులు



పాన్‌గల్‌లో..

పోలింగ్ బూత్‌ల పరిశీలన

అమరచింత: పట్టణంలోని పోలింగ్ బూత్‌లతో పాటు పాంరెడ్డిపల్లిలో గల రెండు బూత్‌లను శుక్రవారం పోలింగ్ సెక్టోరియల్ అధికారి రహీమ్ పరిశీలించారు. ఈమేరకు ఆయన పట్టణంలోని యువకులతో పాటు పలువురిని కలిసి ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కొన్ని నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్‌ను మరోమారు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. విద్యుత్ వసతితో పాటు తాగునీటి, భవనాల భద్రత వంటి విషయాలను పరిగణలోకి తీసుకుంటున్నామన్నారు. గతంలో ఎన్నికల నిర్వహణ, అల్లర్లకు సంబంధించిన విషయాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ జమీరుద్దీన్, బీఎల్‌ఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న సెక్టోరియల్ అధికారి

మొక్కలు మేసిన మేకలకు జరిమానా



అమరచింత: పట్టణంలోని డివైడర్‌పై నాటిన పూల, గడ్డి మొక్కలు తిన్న నాలుగు మేకలను పట్టుకొని జరిమానా విధించామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్ సమీపంలో ఉన్న డివైడర్‌పైకి మేకలు ఎక్కి పూల మొక్కలను తింటున్నాయని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి నాలుగు మేకలను పట్టుకున్నట్లు తెలిపారు. మేకలను మున్సిపాలిటీలో బంధించి, యాజమాని ఎమెలమ్మకు సమాచారం ఇచ్చామన్నారు. మొక్కలను తిన్న మూడు మేకలకు రూ.3,500 జరిమానా విధించామని, మరో మేక కుర్మన్నదిగా గుర్తించామని యాజమాని వస్తే జరిమానా విధించి మేకను అప్పగిస్తామన్నారు.

మొక్కలు సంరక్షించాలి


పాన్‌గల్: హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో సర్పంచ్ రేణమ్మ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటింటికీ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున దానిమ్మ, జామ, బొప్పాయి, ఉసిరి, నిమ్మ, మందార మొక్కలను అందజేశామన్నారు. పంపిణీ చేసిన మొక్కలను ఇంటి ఆవరణ, ఖాళీ స్థలాల్లో నాటి వాటిని సంరక్షించాలని కోరారు. దీంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఇష్టానుసారంగా కాలనీల్లో పారవేయకుండా పంచాయతీ ట్రాక్టర్ వచ్చిన సమయంలో అందులో వేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి నూతన్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, కార్యదర్శి

అక్రమ కేసులకు భయపడం

పెబ్బేరు రూరల్: ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టిస్తూ అధికార పార్టీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ధ్వజమెత్తారు. జిల్లా కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ బీసీలను వేధిస్తున్న మంత్రికి వడ్డీతో సహ చెల్లిస్తామన్నారు. ప్రజలు కట్టిన పన్నుల ద్వారా అధికారులు జీతాలు తీసుకుంటూ నాయకులు చెప్పినట్లు పనిచేయడం సమంజసం సరికాదన్నారు. కార్యక్రమంలో అంజన్నయాదవ్, మహిందర్, శేఖర్‌గౌడ్, శివయాదవ్, రమేష్‌సాగర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాచాల యుగంధర్‌గౌడ్

దాడి ఘటనపై కేసు నమోదు

అమరచింత: పట్టణంలోని ఓ టీ షాప్‌లో తూక్యానాయక్ తండాకు చెందిన లోక్యానాయక్, కృష్ణనాయక్ టీ తాగుతుండగా.. కొంతమంది వారిపై దాడి చేశారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ జగన్మోహన్ తెలిపారు. పట్టణానికి చెందిన రవి, కుర్మన్నతో పాటు పలువురు యువకులు కలిసి తమపై దాడి చేయడంతో గాయాలపాలయ్యారని తెలిపారు. బాధితులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. వ్యక్తిగత తగాదాల కారణంగా ఘర్షణ జరిగిందని, వీటిపై పూర్తి స్థాయిలో విచారిస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

మిస్సింగ్..

గోపాల్‌పేట: రేవల్లి పీఎస్‌లో శుక్రవారం మిస్సింగ్ కేసు నమోదు అయిందని ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన ఓ అమ్మాయి వెంట అదే గ్రామానికి చెందిన జగదీశ్ అనే యువకుడు ప్రేమ పేరుతో తిరిగేవాడు. కుటుంబ సభ్యులు ఇద్దరినీ మందలించి, అమ్మాయిని పదిహేను రోజుల క్రితం కొంకలపల్లిలోని తన అక్క ఇంటికి పంపించారు. ఐదురోజుల క్రితం బయటికి వెళ్లిన అమ్మాయి ఇంటికి తిరిగి రాలేదు. ముష్టిపల్లికి వెళ్లిందని అందరూ భావించారు. కానీ అక్కడికి వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇరువర్గాలపై..

పక్కపక్కన ఉన్న పొలాలకు సంబంధించిన రైతులు ఒకరిపై ఒకరు దాడి చేసుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని రేవల్లి ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. వల్లభాన్‌పల్లికి చెందిన నారమ్మతిరుపతయ్య, ప్రభు పొలాలు పక్కపక్కనే ఉన్నాయి. నారమ్మతిరుపతయ్య పొలం దున్నుతుండగా ప్రభుకు చెందిన కంచె కడ్డీలు కింద పడిపోయాయి. నువ్వు దున్నుతుండగానే అవి కింద పడిపోయాయి అని ప్రభు ఆరోపించగా.. వారి మధ్య వాదన పెరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇరువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసులు నమోదు చేశామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఖిల్లాఘనపురం: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీఓ రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని హీర్లతండాలో పర్యటించిన ఆయన పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వర్షాకాలంలో రోడ్ల వెంట మురుగు నిలిచి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. మురుగుకాల్వల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు.

ఓర్వలేకే ఆరోపణలు

వనపర్తి టౌన్: మంత్రి నిరంజన్‌రెడ్డి హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వ లేకపోతున్నారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. మర్రికుంట మినీ ట్యాంక్‌బండ్‌పై చిన్నారెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చిన్నారెడ్డి ఎన్నడూ చూడని అభివృద్ధి మంత్రి నిరంజన్‌రెడ్డి చేస్తున్నాడని, ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి కాలంలో పట్టణానికి చేసిందేమి లేదని ఎద్దేవాచేశారు.

జాగ్రత్తలు పాటించాలి

ఆత్మకూర్: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ కర్ణాటక రాష్ట్రం నుంచి భారీ వరద చేరుతుండడంతో దిగువకు నీటిని వదులుతున్నారని, నదీతీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ నరేందర్ అన్నారు. మండలంలోని రేచింతల, జూరాల, వీరరాఘవపూర్, ఆరేపల్లి, కత్తేపల్లి, తూంపల్లి, మెట్లంపల్లి, గుంటిపల్లి గ్రామాల రైతులు, మత్స్యకారులు నది వద్దకు వెళ్లకూడదని సూచించారు. నీటి ఉధృతికి ఎక్కువగా ఉండడంతో జాలర్లు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

టార్పాలిన్ కవర్ల పంపిణీ



అమరచింత: భారీ వర్షాలకు కూలిన మట్టి మిద్దెల ఇంటి యాజమానులతో పాటు గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లను శుక్రవారం పంపిణీ చేశామని రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు కలాంపాషా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల కారణంగా ఇళ్లు కూలిపోయిన వారిని రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఆదుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, సిద్ధు, చిన్నిరమేష్, రాయప్ప, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.